తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, సెప్టెంబర్ 27, 2025 | సంపుటి-1 సంచిక-286 పేజీలు- 14
The Largest Readers Local Digital Daily



## కల్యాణం... కమనీయం 5

- శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- అన్నదాన కార్యక్రమం

## ప్రకృతి వరం బతుకమ్మ 2

- పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు







## అంధకారంలో గ్రామాలు..

# ఆదాయంలో సోలార్ ప్లాంట్లు

### చోద్యం చూస్తున్న ఆయా పార్టీల నేతలు

- సోలార్ ప్లాంట్లలో సుమారు 165 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి
- రూ.2 కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి ఎగనామం ?
- సర్కారు భూములను అప్పనంగా అప్పగించిన దళారులు
- తాపీగా మేల్కొన్న ఇరిగేషన్ అధికారులు
- సిరి కథనాలపై నిగ్గు తేల్చేందుకు రంగం సిద్ధం

గ్రామాలను వెలుగులతో నింపుతామని మాయమాటలు చెప్పి అప్పనంగా రైతుల భూములను కాజేసిన సోలార్ ప్లాంట్ల యజమానులు లాభాలను గడిస్తుంటే...ఇచ్చిన మాటను తప్పి గ్రామాలను అంధకారంలో ముంచెత్తారు..తూతూ మంత్రంగా ప్రారంభంలో నాలుగు గ్రామాలలో వీధి లైట్లు ఏర్పాటు చేసి ఆ తర్వాత పట్టించుకోవడం మానేశారు.. మరోవైపు సోలార్ కంపెనీ యాజమాన్యాలు ఇటు రైతులను మోసం చేయడమే కాకుండా పంచాయతీలకు, రెవెన్యూ శాఖకు సుమారు రూ.2 కోట్లకు పైగా ఆదాయానికి ఎగనామం పెడుతున్నా సంబంధిత అధికారులు గానీ, ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు మౌనం వహించడం వెనుక ఆంతర్యమేమిటోనని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సోలార్ యాజమాన్యం దళారులతో కలిసి ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుంటూ సోలార్ నిర్మాణాన్ని కొనసాగించిందన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించిన అధికారులు, మధ్యవర్తులు సొంత భూములను అప్పగించినట్లు ప్రభుత్వ భూములను సోలార్ యజమానులకు అప్పగించి తమకేం సంబంధం లేదని చేతులు దులుపుకుంటున్నారని మండిపడుతున్నారు..మరోవైపు ఇరిగేషన్ అధికారులు తాపీగా మేల్కొన్నారు. సిరి కథనాలపై నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

(టేక్మాల్-సిరిన్యూస్ ) 3

# దంచికొట్టిన వాన

### ముంచెత్తిన వరద



5

- డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ళలోకి వరద నీరు
- వరద నీటి కాలువల కబ్జాల వలననే ఇళ్ళలోకి వర్షపు నీరు
- వ్యవసాయ మార్కెట్ యార్డులోకి భారీగా వరద
- పోతిరెడ్డిపల్లి చౌరస్తా రోడ్లను ముంచెత్తిన వరద

భారీ వర్షాలకు సంగారెడ్డి జిల్లా కేంద్రం నీట మునిగింది. పట్టణంలోని పలు కాలనీలు హస్తభల్, గాయత్రి నగర్, రిక్షా కాలనీ, మధురానగర్, గాయత్రి నగర్ కాలనీలో వరద ముంచెత్తింది. కాలనీలో ఉన్న లోతట్టు ఇళ్లలోకి భారీ వరద నీరు చేరింది. ఇలలోకి నీరు రావడంతో ఇళ్లలోని నిత్యవసర వస్తువులు ఫర్నిచర్ నీటిలో మునిగి తడిసి ముద్దయిపోయాయి. సంగారెడ్డి లోని గల్లీ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన వరద నీటి వలన స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వలన లోతట్టు ప్రాంతాలు పలు కాలనీలు నీటిలో మునిగిపోయాయి.

సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్):

## జిల్లాకు ఎల్లో అలర్ట్ 7

- రానున్న 48 గంటలు భారీ వర్షాల పడే చాన్స్
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్

## భారీ వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి 7

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



## మద్యం టెండర్ల నోటిఫికేషన్ విడుదల 2

- నేటి నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం
- జిల్లాలో 49 షాపులకు వచ్చే నెల 23న లక్కీడిప్
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి



# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, సెప్టెంబర్ 26 (సిరిన్యూస్) :** గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్,జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య,సైన్స్ అధికారి రాజిరెడ్డితో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంలో భాగంగా ప్రొసైడింగ్ అధికారులకు,రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో,అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు,బ్యాలెట్ బాక్సుల వినియోగం,శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు.2549 మంది ప్రొసైడింగ్ అధికారులకు జిల్లావ్యాప్తంగా ఐదు కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.గతంలో ఎన్నికలు నిర్వహించిన అనుభవాలు దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహణ ఉంటుందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంటాయని ఎన్నికల సామాగ్రిని పరిశీలించుకోవాలన్నారు. ఈ ప్రక్రియ మొత్తం గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికే ఉపయోగపడుతుందన్నారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు గాను 492 గ్రామపంచాయతీలలో 4220 వార్డులు ఉన్నాయని 4220 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతుందని చెప్పారు.190 ఎంపీటీసీ 21 జడ్పిటిసి స్థానాలకు గాను 1052పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



# మద్యం టెండర్ల నోటిఫికేషన్ విడుదల

- నేటి నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం
- అక్టోబరు 18 వరకు తుది గడువు
- జిల్లాలో 49 షాపులకు వచ్చే నెల 23న లక్కీడిప్
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి

**మెదక్, సెప్టెంబరు 26 (సిరిన్యూస్):** జిల్లాలోని మద్యం షాపులకు నూతన దరఖాస్తులు స్వీకరిస్తున్నమని ఆశవాహులు సిద్దంగా ఉండాలన్నారు.శుక్రవారం కొత్త లైసెన్లను జారీ చేసేందుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 49 మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు తన కార్యాలయంలో ఆయన వెల్లడించారు. జిల్లాలో 16 దుకాణాలకు రిజర్వేషన్ ఖరారు చేశారు.33 షాపులు ఓపెన్ కేటగిరి కాగా,గౌడ్స్ కు 9, ఎస్సీలకు 6, ఎస్టీలకు ఒకటి చొప్పున కేటాయించినట్లు తెలిపారు.ఆదివారం మినహా మిగిలిన పని దినాల్లో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.ఈనెల 27 నుండి అక్టోబరు 18వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షలుగా ధరవాత్తు నిర్ణయించగా.ఒకే కోడ్ పై ఎన్ని దరఖాస్తులైన చేసుకునే వెసులుబాటు కల్పించిందన్నారు.జిల్లాలో ఆయా మండలాలతోపాటు గ్రామీణ,మున్సిపాలిటీ పరిధిలో జనాభాను బట్టి ఎక్సైజ్ శాఖ దుకాణాలు ఖరారు చేసినట్లు చెప్పారు.మన జిల్లాలో రూ.50 లక్షల స్లైఫండ్ 17 దుకాణాలు, రూ.55 లక్షల స్లాబ్ కింద 32 షాపులు వస్తాయన్నారు.వచ్చే నెల 18 వరకు టెండర్లు స్వీకరించి,అదే నెల 28న అందరి సమక్షంలో జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్లో జిల్లా కలెక్టర్ లక్కీడిప్ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. దరఖాస్తుల కోసం మెదక్ ఎక్సైజ్ కార్యాలయంలో 3 కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. రిజర్వేషన్ ఉన్న దుకాణాలకు తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన క్యాస్ట్ సర్టిఫికెట్ జాతపర్చాలాన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు నాగేశ్వరరావు మెదక్, టీ.నరేందర్ రామయంపేట్, గులాం ముస్తఫా నర్సాపూర్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**నర్సాపూర్, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం శుక్రవారం నర్సాపూర్ లో పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదగా పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి వాడు మెంబర్ నుండి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ పదవి వరకు పోటీ చేయాలి అని బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఎన్నికల్లో గెలుపే ముఖ్యంగా పనిచేయాలని అన్నారు నరేంద్ర మోడీ సహకారంతో మెదక్ పార్లమెంటులో అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు కృషి చేస్తున్నానని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

# ప్రకృతి వరం బతుకమ్మ పండుగ

- పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**మెదక్, సెప్టెంబర్ 26 (సిరిన్యూస్):** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు శుక్రవారం నిర్వహించారు.ఆటపాటలు,కోలాటాలతో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి.ఈ వేడుకలను జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు,హాజరై, మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగ అని,ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి పూజిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నమని,ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి ప్రాచుర్యం పొందుతున్నదని ఆయన తెలిపారు.పోలీస్ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందంగా ఉందని, వారితో కలిసి పండుగ వాతావరణాన్ని పంచుకోవడం గర్వకారణమని అన్నారు. తదనంతరం మహిళా పోలీస్ సిబ్బంది రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్.మహేందర్, ఏఆర్ డీఎస్పీరంగానాయక్, సీఐ రేణుక రెడ్డి,మెదక్ రూరల్ సీఐ ఎం.జర్జ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలేందర్,ఎస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంధకారంలో గ్రామాలు..

# ఆదాయంలో సోలార్ ప్లాంట్లు

### చోద్యం చూస్తున్న ఆయా పార్టీల నేతలు

- సోలార్ ప్లాంట్లలో సుమారు 165 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి
- రూ. 2 కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి ఎగనామం ?
- సర్కారు భూములను అప్పనంగా అప్పగించిన దళారులు
- తాపీగా మేల్కొన్న ఇరిగేషన్ అధికారులు
- సిరి కథనాలపై నిగ్గు తేల్చేందుకు రంగం సిద్ధం

### సోలార్ కథనంపై స్పందించిన ఇరిగేషన్ ఈఈ

సోలార్ నిర్మాణంలో కుంటలు కబ్జా చేశారన్న సిరి కథనంపై ఇరిగేషన్ ఈఈ రవీంద్ర కిషన్ ఆలస్యంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వచ్చిన ఆరోపణ నేపథ్యంలో రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోలేదని అన్నారు. సోలార్ అక్రమాలకు పాల్పడిందన్న విషయాన్ని తేల్చేందుకు సర్వే నిర్వహిస్తామని, ఇందుకు తహసిల్దార్ కు నివేదిక అందజేసినట్లు ఆయన తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే రెండు, మూడు రోజుల్లో సర్వే పూర్తి చేసి కబ్జా చేశారా లేదా అన్నది తేలుస్తామని చెప్పారు. సిరి అందిస్తున్న కథనాలపై నిజానిజాలు బయటపెడతామని ఈఈ స్పష్టం చేశారు.



(టేక్మాల్-సిరిన్యూస్ ) రైతుల భూములను కొనుగోలు చేసి సూర్యరశ్మితో విద్యుత్ ఉత్పత్తి చేసే సోలార్ ప్లాంట్ల యజమానులు ఆదాయం గడిస్తుంటే.. భూములు ఇచ్చిన పేద రైతులు, ఆ గ్రామాలు అంధకా రంలో విలవిలలాడుతున్నాయి. కోరంపల్లి వెన్యూ పవర్ సోలార్ ప్లాంట్ లో 65 మెగావాట్ల ఉత్పత్తి కాగా, ఎల్లంపల్లి వీణ సోలార్ ప్లాంట్లో 50 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి. పల్వంచ ఆదాని ప్లాంట్లో 50మెగావాట్ల విద్యు త్ ఉత్పత్తిని చేస్తూ సోలార్ యాజమాన్యం ఆదాయం గడిస్తోంది .భూములు ఇచ్చిన గ్రామాల అభివృద్ధికి సోలార్ యాజమాన్యం సహకరించకపోవడంతో అభి వృద్ధిలో కొంటుపడుతోంది. కాగా ప్రారంభ దశలో నాలుగు గ్రామాల్లో సోలార్ వీధి లైట్లు ఏర్పాటు చేశారు. దాంతో తమ పని అయిపోయింది అనుకున్నారో ఏమో మిగతా గ్రామాలను మరిచిపోయి అమర్చిన లైట్ల మె యింట నెన్స్ సైతం పట్టించుకోకపోవడంతో అవి అక్కడక్కడ వెలగడం మానేసి ఆ గ్రామాల్లో అంధకారం రాజ్యమేలుతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతు న్నారు. పాల్వంచ, టేక్మాల్ పోలీస్ స్టేషన్, మోడల్ స్కూల్ లలో వాటర్ ప్లాంట్లను పెట్టి సోలార్ ప్లాంట్ అభివృద్ధి చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకోవడానికి ఇదో ఉదాహరణ చెప్పుకుంటున్నారు.ప్రభుత్వ ఆస్తుల కు నష్టం కల్గించినా ఖజనాకు గండి కొడితే ఎంతటివారినైనా ఉపేక్షించమనే అధికారుల మాటలు నీటిమీద రాతల్లా మారాయి. గజం ప్రభుత్వ భూమి ఆక్రమించి నా, పూరి గుడిసెకు పన్ను చెల్లించకపోయినా కొరడా ఝుళిపించే అధికారులు ఎలాంటి పన్నులు కట్టకుండా కోట్ల రూపాయ లు ఎగ నామం పెడుతున్న సోలార్ కంపె నీలపై ఎందుకు ఇంత ఉదాసీనంగా ఉన్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పన్నులు చెల్లించని సోలార్ కంపెనీలకు నామా మాత్రంగా నోటీసులు జారిచేసి చేతులు దులుపుకుంటున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టేక్మాల్ మండలంలో సోలార్ కంపెనీలు అక్రమం గా నెలకొల్పడంతో పాటు ప్రభుత్వానికి కట్టాల్సిన పన్ను బకాయిలను ఎగవేస్తున్న వాటిపై ఎలాంటి విచారణ లేకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారుల తీరు గమనించాల్సిందే. ఇందుకు సోలార్ కంపెనీలకు అధికారులకు మధ్య కొంతమంది దళారీ వ్యవస్థ కొనసాగుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. వారిచ్చే మామూళ్లకు తలొగ్గి ప్రభుత్వానికి రావలసిన పన్నులు సైతం ఎగవేస్తున్న చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారంటే అర్థం చేసుకోవ చ్చు. సహజ విద్యుత్తును అందించాలని లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో ప్రవేశపెట్టిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టులో భాగంగా మంజూరైన వాటిలో అవినీతి, అక్రమాలు, అధికారుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తుంది. అప్పట్లో రెవెన్యూశాఖ సంపూర్ణ సహకారాలు అందిస్తూ మండలంలో రికార్డులను తారుమారు చేసి గంద రగోళంలో ఉన్న విషయం తెల్సిందే. మండలంలో కోరంపల్లి, ఎల్లంపలి, టేక్మాల్, హసన్ మహమ్మద్ పల్లి, పాల్వంచ, మల్కాపూర్, సాలోజిపల్లి, కాదులూరు, టేక్మాల్ గ్రామాల్లో ఉన్న భూమిని రైతుల వద్ద కొనుగోలు చేసి సోలార్ యాజమాన్యానికి అప్పగిచ్చింది. సోలార్ యాజమాన్యం దళారులతో కలిసి ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుంటూ సోలార్ నిర్మాణాన్ని కొనసాగించిందన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించిన అధికారులు, మధ్యవర్తులు సొంత భూములను అప్పగించినట్లు ప్రభుత్వ భూములను సోలార్ యజమానులకు అప్పగించి తమకేం సంబంధం లేదని చేతులు దులుపుకుంటున్నారని మండిపడుతున్నారు. రికార్డుల వ్యవహారంలో దళారులు మధ్య వర్తిత్వం జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటివరకు సోలార్లో ఉన్న కుంటలు ఎన్ని..? ప్రభుత్వ భూములు ఎన్ని..? సోలార్ కంపెనీలు కొనుగోలు చేసిన భూములు ఎన్ని వాటి తాలూకు రికార్డులు ఎవరిని అడిగినా తమకేం తెలియదంటూ చేతులెత్తేస్తున్నారు. ఏదిఏమైనా జిల్లా అధికారులు సైతం సమగ్ర విచారణ చేసి సోలార్ నిర్మాణంలో ప్రైవేట్, ప్ర భుత్వ భూములెన్ని? కుంటలెన్ని? కబ్జాలెన్నో లెక్క తేలాల్సి ఉంది, సోలార్ అక్రమాల పై వారం రోజులుగా సిరి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురిస్తున్న విషయం పాఠకులకు విదితమే. ఇప్పటి వరకు పన్నులు వసూలు చేసిన దాఖలాలు లేవు. సోలార్ ప్లాంట్లలో అవినీతికి తావులేదు అంతా సజావుగానే ఉందని, ఇందుకు సంబంధించిన రికార్డులు ఇవిగో అంటూ ఏ శాఖ అధికారులు ముందుకు రాకపోవడం గమనార్హం.






# సిరి ఆధ్యాత్మికం

## శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం





## ఓం శ్రీ మాత్రే నమః
## దేవి దశనామ స్తోత్రము

గంగా భవానీ గాయత్రీ;
కాళీ లక్ష్మీ సరస్వతీ।
రాజరాజేశ్వరీ బాలా;
శ్యామలా లలితా దశ॥
🌹 శ్రీలలితా ధ్యానం 🌹
ధ్యాయేత్ పద్మాసనస్థాం
వికసిత వదనాం
పద్మపత్రాయతాక్షీం;
హేమాభాం పీతవస్త్రాం కరకలిత
లసదేమపద్మాం వరాంగీం।
సర్వాలంకారయుక్తాం
సకల మభయదాం
భక్త నమ్రాం భవానీం;
శ్రీ విద్యాం శాంతమూర్తిం
సకల సురనుతాం
సర్వ సంపత్ ప్రదాత్రిమ్॥

# కాత్యాయని

చంద్రహాసోజ్జ్వలకరా;
శార్దూలవరవాహనా।
కాత్యాయనీ శుభం దద్యాత్;
దేవీ దానవఘాతినీ॥

దుర్గామాత యొక్క ఆరవ స్వరూప నామము కాత్యాయని. పూర్వము 'కత' నామకుడైన ఒక ప్రసిద్ధ మహర్షి కలడు. అతని కుమారుడు 'కాత్య మహర్షి' ఈ కాత్య గోత్రజుడే విశ్వవిఖ్యాతుడైన 'కాత్యాయన మహర్షి' ఇతడు పరాంబాదేవిని ఉపాసిస్తూ అనేక సంవత్సరములు కఠినమైన తపస్సును ఆచరించెను. దుర్గాదేవి (భగవతీ) 'పుత్రిక'గా తన ఇంట్లో జన్మించాలని ఇతని కోరిక. భగవతీ మాత ఆయన ప్రార్థనను అంగీకరించింది. కొంత కాలము పిమ్మట మహిషాసురుడు అను రాక్షసుని అత్యాచారములు భూలోకమున పెరిగిపోయినవి. ఈ మహిషాసురుని సంహరించుటకై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు తమ తమ తేజస్సుల అంశలతో ఒక దేవిని సృష్టించిరి. మొట్ట మొదట కాత్యాయన మహర్షి ఈమెను పూజించాడు. అందువలన ఈమె 'కాత్యాయని' అని లోక ప్రసిద్ధికెక్కినది. ఈమె కాత్యాయన మహర్షి ఇంట పుత్రికగా అవతరించినది అని తెలుపుటకు మరొక కథ ప్రచారంలో ఉంది. ఈమె ఆశ్వయుజ శుక్ల సప్తమి, అష్టమి, నవమి తిధుల యందు కాత్యాయన మహర్షి చేత పూజలందుకొని విజయ దశమి నాడు మహిషాసురుని వధించి లోకమునకు శ్రేయస్సు కలిగించినది. ఈమె స్వరూపము దివ్యము. భవ్యము. ఈమె శరీర కాంతి బంగారం వలె తళ తళ మెరియుచుండును. ఈమె నాలుగు భుజములతో ప్రకాశించుచుండును. ఈమె కూడా సింహ వాహనయే.

కాత్యాయనీ దేవి అమోఘ ఫలదాయిని. కృష్ణ భగవానుని ప్రతిగా బడయుటగోరి గోకులమునందలి గోపికలందరునూ యమునా నదీ తీరమున ఈమెను పూజించిరి. ఈమె వ్రజ మండలమునకు అనగా గోకులమునకు అధిష్టాత్రి దేవతగా వెలసినది. ఈమె స్వరూపము దివ్యము. భవ్యము. ఈమె శరీర కాంతి బంగారము వలె తళతళ మెరియు చుండును. ఈమె నాలుగు భుజములతో విరాజిల్లుచుండున. ఈమె కుడి చేతులలో ఒకటి అభయ ముద్రను మరియు ఒకటి వరముద్రను కలిగి యుండును. ఈమె ఎడమ చేతులలో ఒక దానియందు ఖడ్గము వేరొక దానియందు పద్మము శోభిలు చుండును.

దుర్గా నవరాత్రులలో ఆరవ రోజున కాత్యాయిని స్వరూపము పూజింపబడును. ఈ దినమున ఉపాసకుని అనగా సాధకుని మనస్సు ఆజ్ఞా చక్రము నందు స్థిరమగును. యోగ సాధనలో ఈ ఆజ్ఞా చక్రం యొక్క స్థానము ప్రముఖమైనది. ఈ చక్రమునందు స్థిర మనస్సు గల సాధకుడు తన సర్వస్వమును కాత్యాయినీ దేవి చరణముల యందు సమర్పించును. పరిపూర్ణముగా ఆత్మ సమర్పణము గావించు భక్తులకు సహజముగనే కాత్యాయనీ మాత దర్శనము లభించును. ఈ దేవుని భక్తితో సేవించిన వారికి ధర్మార్ధకామ మోక్షములనెడు చతుర్విధ పురుషార్థముల ఫలములు లభించును. అతడు ఈ లోకముననే అలౌకిక తేజస్సులను, ప్రభావములను పొందగలడు. రోగములు, శోకములు, సంతాపములు, భయము మొదలగునవి అతని నుండి సర్వదా దూరమగును. జన్మజన్మాంతర పాపములు నశించుటకు ఈ దేవి ఉపాసన కంటే సులభమైన సరళమైన మార్గము మరియు ఒకటి లేదు అనిన అతిశయోక్తి కానేరదు. ఈమెను ఆరాధించువారు సతతము ఈమె సాన్నిధ్యముల నుండి పిమ్మట పరమపద ప్రాప్తికి అర్హులగుదురు. కావున మనము సైతము అన్ని విధముల ఈ తల్లిని శరణుజొచ్చి, ఈమె పూజల యందును, ఉపాసనల యందును తత్పరులము కావలెను. ముక్తిని పొందవలెను.

దుర్గామాత యొక్క ఆరవ స్వరూప నామము కాత్యాయని. పూర్వము 'కత' నామకుడైన ఒక ప్రసిద్ధ మహర్షి కలడు. అతని కుమారుడు 'కాత్య మహర్షి' ఈ కాత్య గోత్రజుడే విశ్వవిఖ్యాతుడైన 'కాత్యాయన మహర్షి' ఇతడు పరాంబాదేవిని ఉపాసిస్తూ అనేక సంవత్సరములు కఠినమైన తపస్సును ఆచరించెను. దుర్గాదేవి (భగవతీ) 'పుత్రిక'గా తన ఇంట్లో జన్మించాలని ఇతని కోరిక. భగవతీ మాత ఆయన ప్రార్థనను అంగీకరించింది. కొంత కాలము పిమ్మట మహిషాసురుడు అను రాక్షసుని అత్యాచారములు భూలోకమున పెరిగిపోయినవి. ఈ మహిషాసురుని సంహరించుటకై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు తమ తమ తేజస్సుల అంశలతో ఒక దేవిని సృష్టించిరి. మొట్ట మొదట కాత్యాయన మహర్షి ఈమెను పూజించాడు. అందువలన ఈమె 'కాత్యాయని' అని లోక ప్రసిద్ధికెక్కినది. ఈమె కాత్యాయన మహర్షి ఇంట పుత్రికగా అవతరించినది అని తెలుపుటకు మరొక కథ ప్రచారంలో ఉంది. ఈమె ఆశ్వయుజ శుక్ల సప్తమి, అష్టమి, నవమి తిధుల యందు కాత్యాయన మహర్షి చేత పూజలందుకొని విజయ దశమి నాడు మహిషాసురుని వధించి లోకమునకు శ్రేయస్సు కలిగించినది. ఈమె స్వరూపము దివ్యము. భవ్యము. ఈమె శరీర కాంతి బంగారం వలె తళ తళ మెరియుచుండును. ఈమె నాలుగు భుజములతో ప్రకాశించుచుండును. ఈమె కూడా సింహ వాహనయే.



సేకరణ మరియు విశ్లేషణ:
"సాహిత్య కళా విభూషణ్"
చౌడూరి నరసింహారావు
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు

# కల్యాణం... కమనీయం..



- శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- అన్నదాన కార్యక్రమం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 26 సిరి న్యూస్ ):** కల్యాణం... కమనీయం... శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ కార్యక్రమం భక్తుల గోవింద నామస్మరణ మధ్య నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా శుక్రవారం నాడు కల్యాణోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలోని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా కల్యాణ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు నరసింహ చార్యులు రంగనాథ చార్యులు నేతృత్వంలో వేద పండితుల మంత్రో చరణంల మధ్య కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు మహిళలు అధిక సంఖ్యలో హాజరైనారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి దంపతులు కళ్యాణోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశం, పురపాలక సంఘం కమిషనర్ దశరథ, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల చుక్కయ్య, ఆకుల ఆంజనేయులు ఆకుల ఆంజనేయులు తులసీదాస్ పడమటి లక్ష్మారెడ్డి రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, కాళ్ల కంటి రవీందర్ రెడ్డి, సారథి, పోచుగారి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, కవ్వం రవీందర్ రెడ్డి, స్టార్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### భక్తులకు అన్నదాన కార్యక్రమం

శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా జరిగిన కళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన కవ్వం రవీందర్ రెడ్డి, కవ్వం సాయికుమార్ రెడ్డి అన్నదాన కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చారు. కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులంతా అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# గొప్ప మనసును చాటుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

- ఉచితంగా రెండు సంవత్సరాలు తన బిల్డింగ్ డిగ్రీ కళాశాలకు
- చింతకుంటకు తరలిన డిగ్రీ కాలేజీని మాజీ ఎమ్మెల్యే చోరువతో తిరిగి కౌడిపల్లికి
- విద్యార్థులు బాగుంటేనే ప్రగతి బాగుంటుంది
- మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**కౌడిపల్లి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** విద్యా విధానం బాగుంటేనే ప్రగతి బాగుంటుందని ,విద్య సౌకర్యం అందుబాటులో ఉంటే పేద విద్యార్థులందరికీ ఎంతో మేలు జరుగుతుందని అందుకే కౌడిపల్లిలో ఉన్న డిగ్రీ కాలేజ్ చింతకుంటకు తరలి వెళితే డిగ్రీ కాలేజ్ కౌడిపల్లి కి రప్పించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు .శుక్రవారం ఆయన మండల కేంద్రమైన కౌడిపల్లి లోని తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. కౌడిపల్లి మండలానికి డిగ్రీ కాలేజీ లేనందున పరిసర గ్రామాల విద్యార్థులకు మేలు జరుగుతుందని గత ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించి కౌడిపల్లికి 2023 సంవత్సరంలో డిగ్రీ కాలేజీని మంజూరు చేయించడం జరిగిందన్నారు. తాత్కాలికంగా ప్రభుత్వ కళాశాలలో దాన్ని కొనసాగించగా గదుల సౌకర్యాలు లేక నర్సాపూర్ మండలం చింతకుంటకు తరలి వెళ్లిపోయిందని దీంతో కౌడిపల్లి మండల పరిసరాల విద్యార్థులకు ఎంతో ఇబ్బంది కలగడంతో తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి కౌడిపల్లి కి డిగ్రీ కాలేజీని రప్పించడం జరిగిందన్నారు భవన సౌకర్యాలు లేకపోవడంతో తన సొంత భవనాన్ని రెండు సంవత్సరాలు ఉచితంగా కాలేజీకి ఇవ్వడం జరిగిందని అన్నారు. విద్యా విధానం బాగుంటేనే ఆ ఏరియా బాగుపడుతుందని అదే ఉద్దేశంతో డిగ్రీ కాలేజీని రప్పించడం జరిగిందన్నారు. దసరా పండగ తర్వాత ఇనాగ్రేషన్ చేస్తామన్నారు. అలాగే మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి చివరి దశకు చేరుకుందన్నారు. పనులు పూర్తికాగానే భారీ స్థాయిలో ప్రారంభోత్సవం ఉంటుందని అన్నారు. తనకు భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ సొసైటీ చైర్మన్ కౌడిపల్లి బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, నర్సాపూర్ చైర్మన్ రాజు యాదవ్,కౌడిపల్లి వైస్ చైర్మన్ చినుముల చిన్నంరెడ్డి ,కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి ,గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, నాయకులు పుండరీకం గౌడ్,శెట్టయ్య ,మోతిలాల్ గౌడ్ ,వెంకట్ గౌడ్ ,జగన్ రాములు, తదితరులు పాల్గొన్నారు.





# దంచికొట్టిన వాన

## ముంచెత్తిన వరద

- డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ళలోకి వరద నీరు
- వరద నీటి కాలువల కబ్జాల వలననే ఇళ్ళలోకి వర్షపు నీరు
- వ్యవసాయ మార్కెట్ యార్డులోకి భారీగా వరద
- పోతిరెడ్డిపల్లి చౌరస్తా రోడ్లను ముంచెత్తిన వరద

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** భారీ వర్షాలకు సంగారెడ్డి జిల్లా కేంద్రం నీట మునిగింది. పట్టణంలోని పలు కాలనీలు హస్తభల్, గాయత్రి నగర్, రిక్షా కాలనీ, మధురానగర్, గాయత్రి నగర్ కాలనీలో వరద ముంచెత్తింది. కాలనీలో ఉన్న లోతట్టు ఇళ్లలోకి భారీ వరద నీరు చేరింది. ఇలలోకి నీరు రావడంతో ఇళ్లలోని నిత్యవసర వస్తువులు ఫర్నిచర్ నీటిలో మునిగి తడిసి ముద్దయిపోయాయి. సంగారెడ్డి లోని గల్లీ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన వరద నీటి వలన స్థానికులు ఇబ్బందులు పడుతు న్నారు. రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వలన లోతట్టు ప్రాంతాలు పలు కాలనీలు నీటిలో మునిగిపోయాయి.

### డ్రైనేజీ వ్యవస లేకపోవడంతో ఇళ్ళ లోకి వరద నీరు

డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వరద తీవ్రత మరింత పెరిగింది. వరద నీరు చేరుకున్న కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు జెసిబి లతో రోడ్డును తవ్వి వరద నీటిని బయటకు పంపే ప్రయత్నం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల వారిని మున్సిపల్ అధికారులు అప్రమత్తం చేసినప్పటికిని సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వరద నీటి ఉధృతి పెరిగిపోవడంతో ఇళ్లలోకి నీరు వచ్చి సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం కలిగిందని, వరద నీటిలో మునిగిన పలు కాలనీల ప్రజలు వాపోయారు.



### –వరద నీటి కాలువల కబ్జాల వలననే ఇళ్ళలోకి వర్షపు నీరు

కొంతమంది రియల్ వ్యాపారులు, తమ స్వార్థం కోసం చెరువు కుంటలు, కాలువలు కబ్జాలు చేస్తున్నారు వారిపై చర్యలు తీసుకోని చెరువు కుంట ల కాల్వలను కబ్జాలు కాకుండా కాపాడటంలో నీటి పారుదల, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దాని వలన లోతట్టు ప్రాంతాలలో కాలనిలో వర్షం వరద నీరు చేరి ముంపునకు గురి చేస్తుంది. ముందు చూపు లేని పాలకులు, విధి నిర్వ హణలో నిర్లక్ష్యం చేసే అధికారుల వల్ల సామాన్య మధ్య తరగతి ప్రజలు బలి అయి వరద బాధితులుగా మారు తున్నారని, పలు నీట మునిగిన కలని వాసులు తమ గోడును వెళ్లబోసుకున్నారు.

### –వ్యవసాయ మార్కెట్ యార్డులోకి భారీగా వరద

సంగారెడ్డిలో కురిసిన జోరు వానకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో కూరగాయల దుకాణాలు నీట మునిగాయి. ఇక్కడే నిల్వచేసిన కూర గాయలు తడిచి ముద్దయ్యాయి. ఫలితంగా రూ.వేలల్లో నష్టం వాటిల్లుతోందని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన ప్రతీసారి ఇదే తంతు కొనసాగుతోందని ఆందోళన చెందుతున్నారు. దుకాణాల అద్దె క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నా రని, నిర్వహణ మాత్రం పూర్తిగా పడకేసిందని చెబు తున్నారు.

### –పోతిరెడ్డిపల్లి చౌరస్తా రోడ్లను ముంచెత్తిన వరద

ప్రధాన రహదారిని ముంచెత్తిన వరద సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా నేషనల్ హైవే పైన భారీ వర్షాలకు చిన్నచిన్న కాలువలు పొంగి పొర్లడంతో వర్షపునీరు ఒక్కసారిగా గాన రహదారి పైకి రావడంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సంగారెడ్డి చౌరస్తా నుండి రైతు వేదిక వరకు చౌరస్తా నుండి మినిస్టర్ రోడ్డు వరకు నీరు రోడ్లపై నిలవడంతో వాహనదారులకు అంతరాయం కలిగింది. దీనికి కారణం సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వర్షపునీరు మురికి నీరు ఒక్కసా రిగా రోడ్లపైకి రావడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యారు.







# భారీ వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

- -అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి
- -వాహనాల రాకపోకలకు ఆటంకం కలవకుండా చర్యలు తీసుకోవాలి
- -తక్షణ సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను 08455276155
- -జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్
- -సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు సురక్షితంగా ఉండేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అగ్నిమాపక శాఖ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంను నిర్వహించారు. జిల్లా లో కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండిన వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. చెరువులు, కుంటలు నిండిన చోట ఓవర్ ఫ్లో అవుతున్న నీరు, నివాస ప్రాంతాలకు రాకుండా అవసరమైన ఏర్పాట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో చేయాలన్నారు. పటాన్చెరువు మండలం పరిధి లోని ముత్తంగి ,ఇస్నాపూర్ ప్రాంతాలలో హైవే పై వస్తున్న నీరు వలన వాహనాల రాకపోకలకు ఆటంకం కలవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంగారెడ్డి ఆర్డీవో, ఎన్ హెచ్ అధికారులను, తహసీల్దారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎస్ డి ఆర్ ఎఫ్, రిస్క్యూ టీంలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే రిస్క్యూ టీం అక్కడ ఒక చేరుకునేలా అవసరమైన విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారికి ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు ఎక్కడ ఏ సమస్య తలెత్తిన తక్షణం అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించేలా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా లో లెవెల్ వంతెనల పైనుండి మీరు వెళ్తుంటే ఆ మార్గాలను మూసివేసి మార్గాలలో ట్రాఫిక్ మల్లిపు చర్యలు చేపట్టాలన్న అవసరమైతే పోలీస్ శాఖ అధికారులు సహాయం తీసుకొని ట్రాఫిక్ మళ్లించాలని సూచించారు. జిల్లాలో సమస్యలకు తక్షణ సహాయం కోసం ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ ను 08455276155 సంప్రదించాలని, టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. భారీ వర్షాలు అవకారణంగా అంటువ్యాధుల ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అవసరమైన మందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు పాండు, రాజేందర్, దేవుజా, డి ఏ ఓ శివప్రసాద్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డివిజనల్ సూపరింటెండెంట్, ఆర్ అండ్ బి ఇఈ లు, పంచాయతీరాజ్ ఇఈలు, ఎస్ఈ ఎస్పీ డి సి ఎల్, ఎస్ఈ ఇరిగేషన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాకు ఎల్లో అలర్ట్

- రానున్న 48 గంటలు భారీ వర్షాల పడే చాన్స్
- లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు
- పొంగిపోర్లే వాగులు, వంకలను చూడటానికి వెళ్లకూడదు, దాటడానికి ప్రయత్నించకూడదు
- అత్యవసర సమయంలో డైల్ -100 లేదా లోకల్ పోలీసులకు సమాచారం అందించండి
- జిల్లా ప్రజల భద్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా.. నిన్న సాయంకాలం నుండి ఎడతెరిపి లేకుండా కుండపోతాల కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని, పురాతన -శితిలావస్తాలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. పొంగిపోర్లే వాగులను, వంకలను చూడటానికి వెళ్లకూడదని, దాటాడానికి ప్రయత్నించకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగటానికి అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటల వద్దకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డులను, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించడం జరిగింది అత్యవసర సమయంలో డైల్ 100 లేదా సమీప పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు,లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు. రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదు.



# ప్రమాదకరంగా కౌలంపేట ఊదం చెరువు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** భారీ వర్షాల కారణంగా కంది మండలం కౌలంపేట్ గ్రామం ఊదం చెరువులో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఏ క్షణాన చెరువు కట్ట కోతకు గురవుతుందో అని, ప్రస్తుతం ఆ చెరువు కట్ట ఎప్పుడు తెగిపోతుందో అని ఉక్కిరి బిక్కిరి మంటూ గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో చెరువులో నీరు ప్రమాదకర స్థాయికి చేరుకుంది. పరిమితికి మించి నిండితే ఆ నీటిని కిందకి వదిలేయాలి. కానీ ఇక్కడ నేషనల్ హైవే విస్తరణలో భాగంగా ఊదం చెరువులో నుండి నీరు బయటకు రావలసిన నాలాల దారులన్నింటినీ కంకర మట్టి వేసి జేసీబిలతో పూడ్చివేశారు. దీంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువు నిండిపోయింది. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, చెరువు కట్ట తెగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో నుండి నీరు బయటకు వెళ్లే విధంగా చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలంపేట గ్రామ కార్యదర్శి వివరణ కోరగా భారీ వర్షాలు కురుస్తున్నందున కౌలంపేట ఊదం చెరువు నిండిన మాట వాస్తవమే. ఈ విషయమై ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చాను. సాయంత్రం మూడు గంటల వరకు జెసిబి పంపించి మూసివేసిన నాలాను మళ్లీ పూడిక తీసి నీళ్ళు పోయే విధంగా చేస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు రాలేదు. అని సమాధానం ఇచ్చాడు.



# వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

## భూ పోరాటాలకు నాంది పలికిన ఐలమ్మ



మాసాయిపేట, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) : మాసాయిపేట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి 135వ జయంతి వేడుకలను పలువురు ప్రముఖులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి అయిలమ్మ అని పేర్కొన్నారు. నిజాం నవాబు ఆయన తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చారని తెలిపారు. అనంతరం మాసాయిపేట మాజీ సర్పంచి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి పరిసరాల్లో మల్లంపల్లి దొరవద్ద కొంత భూమిని ఐలమ్మ కుటుంబం కౌలుకు తీసుకొని సాగుచేసిందన్నారు. పాలకుర్తి పొరుగునే ఉన్న విస్నూర్ గ్రామానికి చెందిన దేశముఖ్ రేపాక రామచంద్రారెడ్డికి కోపం తెప్పించిందన్నారు. అనంతరం అనంతరం మాసాయిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి మాట్లాడుతూ దొరగడీల్లో వంతుల వారీగా వెట్టి చేసే ఐలమ్మ కుటుంబం సొంతంగా భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకోవడం సహించలేక పోయాడన్నారు. ఐలమ్మ భూమిని కాజేయాలనీ, ఆమె పండించిన పంటను గూండాలతో కొల్లగొట్టించాలనీ చూశాడన్నారు. ఐలమ్మ 'ఆంధ్ర మహాసభ' నాయకత్వంలో ఎర్రజెండా పట్టింది. పోరాడింది. 'గుత్పల సంఘం' సభ్యులు, గ్రామ స్థుల సహకారంతో పంటను తరలించుకు పోవడానికి వచ్చిన గూండాలను తరిమి కొట్టిందన్నారు. ఐలమ్మ సాధించిన ఈ విజయం తెలంగాణలో భూపోరాటానికి నాంది పలికారని తెలిపారు. చివరకు రైతాంగ సాయుధ పోరాటం సాగి వేలాది ఎకరాలు సాగు చేసుకునే రైతుల పరం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట మాజీ సర్పంచి మధుసూదన్ రెడ్డి, మాసాయిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి, మాజీ ఎంపీటీసీ సిద్దిరాములు గౌడ్, సొసైటీ డైరెక్టర్ ఉదండపురం నర్సింలు, మాజీ ఉపసర్పంచి ఉదండపురం నాగరాజు, మాసాయిపేట రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరి శ్రీనివాస్, పాంబండ శంకర్, బిఆర్ఎస్ నాయకులు దుర్గ స్వామి, పవన్, రాము, శంకర్, బాబా, నవీన్, గ్రామస్తులు రమేష్, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి

చేగుంట సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) : చేగుంట తాసిల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 130 వ జన్మదిన వేడుకలు ఘనంగానిర్వహించార, ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం, భూస్వామ్య హక్కుల కోసం మహిళా శక్తిని ఏకం చేసి కొడవలిని ఆయుధంగా చేసుకొని, రాక్షస రజాకారుల భూస్వాములను ధైర్యంగా ఎదుర్కొన్న వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్ శ్రీకాంత్ ఆర్ ఐ జయ భారత్ రెడ్డి కార్యాల సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత

- ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ



పెద్ద శంకరంపేట్, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) : మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట కేంద్రంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా అసూరి శేషాచారి దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులచే ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.. విగ్రహావిష్కరణకు ముందు పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా ఉన్న రజక సంఘాల ఆధ్వర్యంలో పేట పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శమని అన్నారు.. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి భూమికోసం భుక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఉమెన్స్ యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా పేరు మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. రజకులు కులవృత్తుల్లోనే కాకుండా చదువులోని రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహాదాత కుటుంబ సభ్యులు అసూరి రామచంద్ర చారి, వేణుగోపాల చారి, మురళి పంతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, రాయిని మధుసూదన్, నారాయణ గౌడ్, దాచే సంగమేశ్వర్, అలుగుల సత్యనారాయణ, సుభాష్ గౌడ్, రాజేందర్ గౌడ్, రాములు, రాజు రజక సంఘం బాధ్యులు ప్రభు, కిష్టయ్య, నారాయణ, దశరథ్, రాము సంఘం నాయకులు పార్టీ నేతలు ప్రజలు పాల్గొన్నారు...



## తూప్రాన్ లో చాకలి ఐలమ్మ జయంతి



తూప్రాన్, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) : తూప్రాన్ లో శుక్రవారం స్వాతంత్ర పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి తూప్రాన్ రజక సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లయన్ లీడర్షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణా రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించి, అన్యాయాలకు వ్యతిరేకంగా అఖండ ధైర్యంతో నిలబడి స్ఫూర్తిదాయకమైన చరిత్ర సృష్టించారని అన్నారు. నేటి యువత ఆమె జీవితం నుండి ప్రేరణ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టముల ఉపేందర్, మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, రామునిగారి చిన్న నాగరాజు గౌడ్, భాయికాడి ముత్యాలు, కనుకొల్ల ఎల్లం, రాజయ్య, మామిండ్ల యాదగిరి, పోతరాజు లింగం, దన్ రాజు, శ్రవణ్, రాజు, భాయికాడి వెంకటేష్, భాయికాడి అంజి, బోల్లు నరేందర్, మర్యాల, కనుకొల్ల ఆంజనేయులు, అల్లాపురం ఎల్లము రజక, మామిండ్ల శ్రీశైలం రజక, మహేష్, తూప్రాన్ రజక సంఘం నాయకులు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



చేగుంట, సెప్టెంబర్ 26(సిరి న్యూస్) : తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను, శుక్రవారం చేగుంట మండలం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నిప్పుకణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని,జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్, తాజా మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, రజక సంఘం అధ్యక్షులు అశోక్,సుదర్శన్, శ్రీనివాస్, ప్రశాంత్, కౌశిక్, బన్నీ, భాస్కర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# అధికార కాంగ్రెస్ ఆశలు ఆవిరి

**టేక్మాల్ సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :** అధికారంతో కాంగ్రెస్ అడ్డదారిన అందలమెక్కిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ పదవి. అధికార కాంగ్రెస్ పార్టీకి మూడు నాళ్ల ముచ్చటగానే మిగిలింది. పాత సొసైటీ పాలకవర్గమే యధాతంగా కొనసాగుతుందని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో మెదక్ జిల్లా టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా యశ్వంత్ రెడ్డి కొనసాగనున్నారు. గతంలో జరిగిన సొసైటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి యశ్వంత్ రెడ్డి డైరెక్టర్ గా గెలుపొంది చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఆ తరువాత జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి.

**చైర్మన్ పై పార్టీ మారాలని ఒత్తిడి**

సొసైటీ చైర్మన్ గా కొనసాగాలంటే అధికార పార్టీ కాంగ్రెస్లో చేరాలని ఒత్తిడి తెచ్చారు. కానీ పార్టీ మారని సొసైటీ చైర్మన్ చెప్పడంతో పలువురు డైరెక్టర్లతో అవినీతి ఆరోపణలు అని ఫిర్యాదు చేశారు. ఆ ఆరోపణల నేపథ్యంలో విచారణ కొనసాగుతుంది అయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీల పాలకవర్గం పదవి కాలం పూర్తయిన ఎన్నికలు జరగకపోవడంతో పాత పాలకవర్గానికి గడువు ను ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. సొసైటీ చైర్మన్ పదవిపై కన్నేసిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఇంకా విచారణ కొనసాగుతున్న క్రమంలో అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఫలితంగా ఈనెల తొమ్మిదో తేదీన డైరెక్టర్ నరసింహారెడ్డికి సొసైటీ చైర్మన్గా ఇన్చార్జి బాధ్యతలు ఇస్తూ మెదక్ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ అధికారి కరుణాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం ఇచ్చిన ఉత్తర్వులను అదే రోజున సాయంత్రం మళ్లీ క్యాన్సిల్ చేశారు. ఏం జరుగుతుందో తెలియదు కానీ 11వ తేదీన నరసింహారెడ్డి ఇన్చార్జిగా కొనసాగుతున్నట్లు డిసిఒ మళ్లీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఎందుకు ఇచ్చారు. ఎందుకు క్యాన్సల్ చేశారు. మళ్లీ ఎందుకు ఇచ్చారు. అనే విషయంలో అప్పట్లో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అవినీతి ఆరోపణలు ఋతువు కాకముందే విచారణ కొనసాగుతున్న సమయంలో అక్రమంగా వేరే వారికి సొసైటీ చైర్మన్ పదవిని కట్టబెట్టారని హైకోర్టును ఆశ్రయించినట్లు యశ్వంత్ రెడ్డి తెలిపారు. దీంతో పాత పాలకవర్గం అంటే 11.09.2025, నాడు డి సి ఓ ఇచ్చిన ఉత్తర్వులు చెల్లవని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు చెప్పారు. హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి తాను టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ గా కొనసాగుతున్న అని యశ్వంత్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, డైరెక్టర్లు శ్రీశైలం. మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యంపి సలీం, చింత రవి, గోవింద చారి, మతిన్, నాయకులు తదితరులు ఉన్నారు.



# విద్యార్థి విద్యా వికాస నిలయాలు గ్రంథాలయాలు

- చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. కానీ మంచి పుస్తకం కొనుక్కో
- తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్
- తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి



**తూప్రాన్, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :** తూప్రాన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన గ్రంథాలయంను తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ పాతూరీ గణేష్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభావతి ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయం ను ఏర్పాటు చేశారు. నూతన గ్రంథాలయం ఏర్పాటుకు తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్ ర్యాక్లు, కొన్ని పుస్తకాలను డొనేషన్ రూపంలో అందించారని ప్రిన్సిపల్ ప్రభావతి తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు అంటే పుస్తకాలు మరియు జ్ఞాన వనరులను ప్రజలకు ఉచితంగా అందించే విద్యా కేంద్రాలని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్య, సమాచారం, వినోదం కోసం పుస్తకాలు, పత్రికలు వంటి వాటిని అందించి ప్రజల అవసరాలను తీరుస్తాయన్నారు. ప్రజలను జ్ఞానవంతులను, చైతన్యులను చేయడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ఈ గ్రంథాలయాలు ప్రజలకు మంచి పఠన, ఆలోచనా అలవాట్లను పెంపొందించుకోవడానికి ఉపయోగపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకులు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





# లక్ష కుంకుమార్చన పూజలు



**తూప్రాన్, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** తూప్రాన్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్ష కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన ఈ పూజా కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు కుంకుమపొడి సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించుకొని, కోరికలు తీర్చుకునే విధంగా అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో శాంతి, సంపదలు సిద్ధించాలన్న ఆకాంక్షతో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అమ్మవారి కృపకు పాత్రులమవుతామని భక్తులు తెలిపారు. అమ్మవారికి కుంకుమార్చన విశిష్టమైన సేవ. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు అమ్మవారి కృపకు పాత్రులవుతారు. మొక్కులు తీర్చుకుంటారు. మంకాలమ్మను దర్శించుకుని, ప్రార్ధనలు చేస్తే నవరాత్రి కాలంలో కోరిన కోరికలు నెరవేరుతా యి. ప్రత్యేక అలంకరణతో అమ్మవారి విగ్రహాన్ని శోభాయమానంగా ముస్తాబు చేశారు. హారతులు, శక్తి ప్రదాన పూజలు, అర్చనలు నిర్వహించబడ్డాయి. లక్ష కుంకుమార్చనలో భాగంగా భక్తులు అమ్మవారికి తమ గులాబీ, ఎర్ర కుంకుమాలతో పూజ చేశారు. లక్ష కుంకుమార్చన లో భాగంగా భక్తులు అమ్మవారికి తమ గులాబీ , ఎర్రకుంకుమాలతో పూజ చేశారు. ఆలయం వద్ద భక్తుల సందడి భారీగా నెలకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహానవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు ఆలయ ప్రాంగణంలో సామూహిక స్తోత్ర పఠనం కొనసాగుతున్నాయి. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పవిత్రంగా భావిస్తూ తూప్రాన్ మహంకాళి పల్లి ఆశీస్సులతో ప్రతి ఇంటిని శాంతి పూర్వకంగా ఉంచాలని కుటుంబ సౌభాగ్యం కల్పించే విధంగా సిద్ధించాలని కోరికతో ప్రత్యేక పూజలు చేశామని భక్తులు తెలిపారు.

# విజయవంతంగా తల్లిదండ్రుల – అధ్యాపకుల సమావేశం




జహీరాబాద్, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) : న్యాల్కల్ మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున "తల్లిదండ్రుల-అధ్యాపకుల సమావేశం" కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను "అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ" ఆధ్వర్యంలో కళాశాల అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత విద్య, ఉపకార వేతనాలు అందించబడుతున్నాయని, ఎంసెట్, నీట్, జెఈఈ, క్లాట్ వంటి పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌ను ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అందిస్తున్నామని వివరించారు. ప్రతి కళాశాలలో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, సీసీటీవీ కెమెరాలు, గ్రీన్ బోర్డులు, ల్యాబ్ సామాగ్రి వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తప్పనిసరిగా వారిని కళాశాలకు పంపించాలని సూచించారు. కళాశాలలో ఉన్న ఉత్తమ అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులను ఆహ్వానించారు. అలాగే విద్యార్థుల భావోద్వేగ నియంత్రణ, మానసిక వికాసానికి ధ్యానం, లైఫ్ స్కిల్స్ వంటి సహాయక కార్యక్రమాలను "విద్యార్థి కౌన్సిలర్లు" ద్వారా అమలు చేస్తున్నామని ఆయన వివరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ సలహాలు, సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ చైర్మన్ శ్రీమతి రేణుక, తల్లిదండ్రులు పాండు, ప్రభు, సంగీత, ఖలీముద్దీన్, విజయ్ కుమార్, బాబు, నతానియేల్, శర్నప్ప, యేసయ్య, వీరమ్మ, ఆంజనేయులు, రాజన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే కళాశాల అధ్యాపకులు సదాలక్ష్మి, జగదీశ్వర్, అర్జున్, శ్రీనివాస్, స్వర్ణలత, యాదగిరి, సోనీ, కవిరాజు, సిద్దయ్య, బాలరాజ్, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

# యువకుడు అదృశ్యం



హత్నూర, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) ఇంట్లో నుండి వెళ్లిన యువకుడు తిరిగి ఇంటికి రాలేదు. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన జంబి మహేష్ తండ్రి నరసింహులు వయసు 25 సంవత్సరాలు కులం ఎస్సీ మాల వృత్తి వ్యవసాయం 25 సెప్టెంబర్ 2025 రోజునుండి కనిపించడం లేదని తండ్రి నరసింహులు హత్నూర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# చిన్నారిపై కుక్కల దాడి





ఝరాసంగం సెప్టెంబర్ 26 (సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో ఓ చిన్నారిపై రెండు కుక్కలు విరుచుకుపడ్డాయి... గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోట స్వాతి షాపుకు వెళ్లి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో రెండు కుక్కలు చిన్నారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో తల్లిదండ్రులు చిన్నారిని ప్రథమ చికిత్స నిమిత్తం ఝరాసంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో చిన్నారిని హైదరాబాద్ నల్లకుంట ఫీవర్ ఆస్పత్రికి రిఫర్ చేయడంతో తల్లిదండ్రులు చిన్నారిని హైదరాబాద్ కు తరలించారు. గత నాలుగు రోజుల క్రితమే పిచ్చికుక్క ఇదే గ్రామంలో ఎద్దు, బర్రెలు, లేగా దూడలపై. దాడి చేసిన విషయం తెలిసిందే. కుక్కల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# దసరా పండగకు బోనస్ చెల్లించాలి



సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్): పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు బోనస్ చట్టం వర్తింపజేసి 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. పాశమైలారం పారిశ్రామిక వాడలో శుక్రవారం బోనస్ కరపత్రాన్ని సిఐటియు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 300 పైగా పరిశ్రమలు ఉన్నాయని వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. సంవత్సరానికి ఒకసారి కార్మికులకు బోనస్ ఇవ్వాలని 1965 బోనస్ చట్టం ఉందని 2015 లో చట్టంను అమెండ్మెంట్ చేశారని అన్నారు. కానీ అనేక పరిశ్రమల్లో బోనస్ చట్టం వర్తింప చేయట్లేదని అన్నారు. కనీస బోనస్ 8.33 శాతం ఇవ్వాలని, దానిని 20 శాతం వరకు కార్మికులకు బోనస్ చెల్లించవచ్చని చట్టం చెపుతున్న కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. పాశమైలారంలో భారీ మధ్యతర పరిశ్రమలు ఎపిస్టోరియా (అరబిందో), న్యూ ల్యాండ్, ఎంఎస్ఎన్, మైలాన్, గ్రాండ్ ఫార్మా, ఆల్ఫా, కెజేఎస్, రిజ్ ఇండియా, ఆజాది, ఎంటార్ ఇంజనీరింగ్, సెన్నా కోర్, బ్రిలియంట్ ఒప్తమాస్, అంతేయా ఫార్మా, మొదలగు పరిశ్రమల్లో వందలాది కార్మికులు పనిచేస్తున్నారని కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కనీస వేతనాలు ఇఎస్ఐ పిఎఫ్ ఓటి డబుల్ గ్రాట్యుటీ, ఈయల్స్ వంటి చట్టపరమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయడం లేదని అన్నారు.. 1965 బోనస్ చట్టం ప్రకారం కార్మికులకు అందరికీ 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు బోనస్ చెల్లించాలని, బోనస్ చెల్లించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులంతా ఐక్యంగా పోరాడి బోనస్ సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, వెంకటేష్, శ్రీనివాస్, దుర్గేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు

- చండీ హోమంలో పాల్గొన్నమాజీ కౌన్సిలర్ దాకూరి శివశంకర్, మాజీ సర్పంచ్ ప్రీతం రెడ్డి

ఆందోల్ సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) : అందోల్ లో విఠలేశ్వర ఆలయంలో దుర్గా భవాని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం పక్కన భక్తి శ్రద్దలతో శ్రీ భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ దాకూరి శివశంకర్ ఆలయంలో చండి హోమం జరిపించారు. అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శాలువాతో సన్మానించి అన్న ప్రసాదం, తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రియతమ రెడ్డి కుటుంబ సమేతంగా, పట్టణ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మిదేవిగ పూజలు అందుకున్న భ్రమరాంబికా దేవి



అమీన్ పూర్, సెప్టెంబర్ 26, (సిరిన్యూస్) అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవిగ పూజలు అందుకున్న భ్రమరాంబిక దేవి అమ్మవారు, ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా ఐదవరోజు అమ్మవారికి గులాబి రంగు చీరతో ప్రత్యేక అలంకరణ జరిపి పూజలు నిర్వహించారు, శుక్రవారం శ్రీ మహాలక్ష్మీదేవి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకోవడానికి మహిళలు ఆలయానికి పోటెత్తారు, ప్రత్యేక కుంకుమార్చనలు, శివునికి అభిషేకాలు, బిల్వార్చనలతో పాటు ప్రత్యేక పూజలు జరిపామని ఆలయానికి వచ్చే భక్తులకు నిత్య అన్నదానంలో భాగంగ ఈరోజు సుమారు వెయ్యి మంది భక్తులకు అన్న అన్న ప్రసాద వితరణ చేసామని తెలిపారు.. దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఆలయ పాలక కమిటీ ధర్మకర్తలు, సిబ్బంది, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :** చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముందుగా కలెక్టరేట్ సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యతో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని, రజాకర్ల ఆకృత్యాలను, ఆగడాలను నిరసిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో ముందు వరుసలో నిలిచిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి నిజమైన కృషి పాలనపై పోరాటం చేసిన దీర వనిత గా ఐలమ్మను కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళ లు అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం మహిళా శక్తి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాలు, రజక సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని రామచంద్రపురం సండే మార్కెట్ లోని పార్క్ ఆవరణలో ఉన్నటువంటి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాటం చేయడమే కాకుండా పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నిప్పు కణిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేశారు వారి యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రామ చేంద్రపుర ం ఉపాధ్యక్షులు శ్రీశైలం, జనసేన పార్టీ పటాన్చెరు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ అఖిల్, టీం చారిటీ ఫౌండేషన్ చైర్మన్ ఆటుగారి అనిల్, ప్రమోద్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



## వీర వనిత చాకలి ఐలమ్మ



- ఆమె స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం
- ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**అమీన్ పూర్, సెప్టెంబర్ 26, (సిరిన్యూస్) :** వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకొని రామచంద్రపురం పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాలులు అర్పించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తి అని, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. రజాకర్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మను మహిళ ఉక్కు మహిళ అంటూ కొనియాడారు. ఆమె ఆశయాలకు అనుగుణంగ 11 యేండ్లగా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి, అమీన్ పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్లరాజు, రజక సంఘం నాయకులు నర్సింలు, ప్రభు,సాయికిరణ్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :** తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలను శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్, అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం, ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని, భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ ఆస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డియస్పి నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్ఐ. లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ఐలమ్మ చిత్రాటానికి పూలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ తెలంగాణ గర్వకారణం, ఆమె ధైర్యసాహసాలు, నిర్భయ పోరాటం ప్రతి తరానికి ప్రేరణ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం, బడుగు వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఎప్పటికీ చరిత్రలో నిలుస్తుంది అని అన్నారు. ఐలమ్మ ధైర్యం, త్యాగం ప్రస్తుత తరానికి ప్రేరణనిస్తుందని చింతా ప్రభాకర్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నర్సింలు, జీవ శ్రీనివాస్, నావజ్ రెడ్డి, గొల్ల ఆంజనేయులు, పరశురామ్ తదితరులు ఉన్నారు.

## ధైర్యశాలి చాకలి ఐలమ్మ: ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో తెలంగాణ ఉ ద్య మ కారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర మాత సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణం లోని చాకలి ఐలమ్మ విగ్రహనికి పూల మాల వేసి వారిని స్మరిస్తూ నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఆయనతో పాటు బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ, విజయ్ బుజ్జి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పండరి రెడ్డి, రామ కృష్ణ మాజీ ఎంపీటీసీలు, కాలే రాజు, సర్దార్ మాజీ జడ్పీటీసీ.బి,రాజి,మారుతి, మరియు రజక సంఘం పెద్దలు నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం



- పిఓడబ్ల్యు జాతీయ నాయకురాలు ఝాన్సీ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజున స్థానిక నిర్వహించిన ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా కమిటీ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ జాతీయ నాయకురాలు ఝాన్సీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం 1947 ఏడులో ఉస్మానియా యూనివర్సిటీలో ఆనాటి మహిళా ప్రొఫెసర్ యూనివర్సిటీలోకి దళిత గిరిజన బాలికలను రానివ్వకుండా ర్యాగింగ్ కు వ్యతిరేకంగా విద్యార్థులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలకు చేస్తున్న అన్యాయాల పైన ప్రభుత్వాలు మహిళా రంగానికి చేస్తున్న ద్రోహాలకు వ్యతిరేకంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు అయ్యి ఆనాటి నుండి నేటి వరకు అనేక మహిళా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నామని అని అన్నారు. మహిళా పై పురుష ఆధిపత్యానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించిన సంఘం పిఓడబ్ల్యూ అని కొని ఆడారు ఈ జిల్లాలో సంఘం బలపితానికి మహిళ లోకం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ మహిళాపురుష సమానత్వం కొరకు కుటుంబ హింస పట్ల పితృ సామిక భావజాలం వ్యాప్తి పట్ల అహోగాన కల్పించాలని మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు పై వరకట్న వేధింపులకు గృహ హింస వేధింపులకు మద్యం మత్తులో డ్రగ్స్ మత్తులో ఎంతోమంది అమ్మాయిలు ప్రాణాలను బలికొన్నాయి వాటికి వ్యతిరేకంగా ఈ జిల్లాలో పి ఓ డబ్ల్యు పనిచేయాలని మహిళలను అధిక సంఖ్యలో సంఘటితం చేయాలని భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నాయకులు. డినా జానెట్, రాణి, సింధు, స్నేహ, సుజాత, స్వప్న, అశ్విని, మౌనిక, లలిత తదితరులు పాల్గొన్నారు.

## భవితలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సదాశివపేట. సెప్టెంబర్ 27 (సిరి న్యూస్)** పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ఉన్నది. కావున ఈ పండుగ మన తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో విద్యార్థినీ విద్యార్థులు మీరు కూడా భవిష్యత్తులో ఒక ఉన్నత స్థానానికి వెళ్లి ఇలాంటి సంస్కృతి గురించి తెలియజేసే విధంగా ఉండాలనీ పేర్కొన్నారు. సి డి సి చైర్మన్ గడీల రామిరెడ్డి, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ జయ గుణ చైతన్య రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల అధ్యక్షుడు సిద్దన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరంజీవి, సదాశివపేట మండల పట్టణ ముఖ్య నాయకులు, భవిత కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తూ రూపొందించబడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులు, పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ వేడుకలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు కలెక్టరేట్‌లో కొత్త శోభను తీసుకువచ్చారు. ఉత్సాహంగా, ఆనందంగా పండుగను నిర్వహించుకున్నారు.

# నిర్దిష్ట రైస్ మిల్లర్లకే ధాన్యం అందజేయాలి




- అదనపు కలెక్టర్ మాధురి
- 2025-26 ఖరీఫ్ సీజన్‌వడ్లు కొనుగోలు అవగాహన శిక్షణ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్):** నిర్దిష్ట రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యాన్ని పంపాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ, సంబంధిత శాఖల ఆధ్వర్యంలో 2025-26 ఖరీఫ్ సీజన్ వడ్లు కొనుగోలు పై ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి మాట్లాడుతూ - జిల్లా లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సాంకేతిక పరికరాలు సిద్దంచేసుకోవాలని అన్నారు. అన్ని పిపిసి కేంద్రాలలో వచ్చే నెల ఐదవ తేదీ లోపు ఏ ఏం సి లనుండి కొనుగోలు కేంద్రాలకు సంబందించిన సాంకేతిక పరికరాలు అన్ని తెచ్చుకోవాలని అన్నారు. పిపిసి కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేయకూడదని అన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్ వడ్ల కొనుగోలు కేంద్రాలద్వారా దొడ్డు ధాన్యం - 1,75,000. మెట్రిక్ టన్నులు, సన్న రకం - 20,000 , మొత్తంగా 1,95,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు . అటాచ్మెంట్ చేసిన (నిర్దిష్ట రైస్ మిల్లర్లు ) రైస్ మిల్లర్లకు మాత్రమే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని పంపాలని అన్నారు . డి సి ఎస్ ఓ లు, డి టి సి ఓ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఐ కె పి కేంద్రాలు - 101, PACS కేంద్రాలు - 88, డిసిఎంఎస్ కేంద్రాలు - 26, ఎఫ్ పి ఓ - 1, మొత్తం గా 216 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు . దొడ్డు రకం - 194 కేంద్రాలు, సన్న రకం - 22 కేంద్రాలుఏర్పాటుచేయాలన్నారు . గోనెసంచులను నేరుగా రైతులకు ఇవ్వకూడదని తెలిపారు . ఈ కార్యక్రమంలో డి ఏం సివిల్ సప్లై అంబాదాసు రాజేశ్వర్, డిఏఓ శివప్రసాద్, డిఎంఓ రియాజ్, అదనపు పీడీ డిఆర్డిఏ సూర్యారావు, డి టిసిలు సంబంధిత అధికారులుపాల్గొన్నారు.





నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్ పేట్ లో వెలసిన దుర్గా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం పక్కన భక్తి శ్రద్ధలతో అమ్మవారిని 18 సంవత్సరలుగా కూర్చోబెడుతున్న శ్రీ భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు అనంతరం ఎమ్మెల్యే దంపతులను ఆలయ ప్రధాన అర్చకులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది మున్సిపల్ మాజీ ఛైర్మెన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,కృష్ణ మూర్తి సెట్,సత్యం సెట్,గోవర్ధన్,వీర్ శెట్టి, పట్టణ ముక్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



**నారాయణఖేడ్ (సిరి న్యూస్):**

# యువత స్వశక్తితో ఎదగాలి



- స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి
- చిన్న పెట్టుబడులతో భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలి
- ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి

**చేగుంట సెప్టెంబర్ 26 (సిరిన్యూస్):** యువత స్వశక్తితో ఎదగాలని చేగుంట ప్రముఖ సంఘా సేవకులు అయిత పరంజ్యోతి అన్నారు. శుక్రవారం పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన టీ స్టాల్ స్టోర్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ తో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తూ, కాలయాపన చేయడం కంటే,స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకోవడం మేలన్నారు. చిన్న పెట్టుబడులతో వ్యాపారాన్ని ప్రారంభించి, భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలన్నారు. తాము ఉపాధి పొందడంతో, పాటు మరి కొంతమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. . నిరుద్యోగ యువతకు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్టాల్ యజమాని నర్సిములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కొండి శ్రీనివాస్, స్టాలిన్ నర్సిములు, సండ్రుగు రాములు, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం



**చేగుంట సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :**చేగుంట మండల పిఏసిఎస్ నూతన చైర్మన్ ఎన్నికైన ఆయిత రఘురాములను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువతో సన్మానం చేసారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, చేగుంట తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు అన్నం రవి డిష్ రాజ్ మైనార్టీ నాయకులు అలీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ బక్కి రమేష్ నాయకులు తాజా మాజీ సర్పంచ్లు అంజిరెడ్డి, రాములు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**సదాశివపేట, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్)** రజక కేరిలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం అధ్యక్షుని పంచలింగాల హనుమాన్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పంచలింగాల హనుమాన్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మను మన రజక సంఘం వారు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దికుంట సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు పట్లూరి నరసింహారాజు, ప్రధాన కార్యదర్శి మచుకూరి తుకారాం, కోశాధికారి గార్లపల్లి అనిల్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పట్లూరి రాజేష్,సలహాదారులు గురజాడ అమర్నాథ్, పట్లూరి గోవర్ధన్, గొల్లపల్లి శ్రీనివాస్, గార్లపల్లి శ్రీనివాస్, హాస్పిటల్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ కేటగిరిలో చేర్చాలి

- కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లా
- జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్



**పెద్ద శంకరంపేట. సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :** రజకులను ఎస్సీ కేటగిరీలో చేర్చాలని పార్లమెంటులో మాట్లాడానాని కేంద్ర ప్రభుత్వం దృష్టికి సైతం తీసుకు వెళ్లడం జరిగిందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెత్కర్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. దేశంలో 17 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ కేటగిరిలో కొనసాగుతున్నారని 11 రాష్ట్రాల్లో మాత్రం వారికి బీసీలు కేటగిరీలుగా కొనసాగుతున్నారని వారికి అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అన్నారు.రైతులందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు రామచంద్ర చారి వేణుగోపాల చారి మురళి పంతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు నారా గౌడ్ రాజేందర్ గౌడ్ జనార్ధన్ పెరుమాళ్ గౌడ్ పున్నయ్య ఆర్ ఎన్ సంతోష్ కుమార్ రజక సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- రూ .5000 జరిమానా
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :** హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ. 5 వేలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ తీర్పును వెలువరించినట్లు ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఒక ప్రకటన ద్వారా వెల్లడించాడు. వివరాల్లోకి వెళ్తే..మెదక్ జిల్లా శంకరంపేట్ ఆర్ మండలం సంగాయిపల్లి గ్రామానికి చెందిన చేవ్వా . ప్రవీణ్ పాత కక్షలతో అదే గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పై పొలంలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని ఎస్పీ తెలిపారు.ఈ ఘటనపై ఎస్సై సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసి, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రామాయంపేట్ సీఐ శ్రీధర్,ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వెంకట రాజా గౌడ్, సమగ్ర దర్యాప్తు చేసి సాక్ష్యాలను ప్రవేశపెట్టారు. వాదోపవాదనలు విన్న జిల్లా జడ్జి నీలిమ శుక్రవారం నిందితుడు చేవ్వా. ప్రవీణ్ కు జీవిత ఖైదు,రూ.5000 జరిమానా విధించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో నిందితునికి శిక్షపడే విధంగా పని చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ , ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్,సీఐ శ్రీధర్ , ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, వెంకట రాజా గౌడ్,లైసోనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్,సీడీఓ.అశోక్ లను ఎస్పీ అభినందించారు.

# గ్రామాభివృద్దే ధ్యేయం

- మాజీ సర్పంచ్ కుర్మా శేకులు
- గ్రామనికి వీధి లైట్లు అందజేత




**కౌడిపల్లి సెప్టెంబర్ 26 (సిరి న్యూస్)** :గ్రామాభివృద్ధి నా ధ్యేయమని ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని రైలాపూర్ మాజీ సర్పంచ్ కుర్మ శేకులు అన్నారు. బతుకమ్మ దసరా పండగల నేపథ్యంలో గ్రామంలో వీధిలైట్లు లేక చీకటి కమ్ముకోవడంతో గ్రామ మాజీ సర్పంచ్ శేకులు గ్రామానికి వీధిలైట్లను సొంత డబ్బులతో శుక్రవారం వీధిలైట్లను గ్రామ కార్యదర్శి సలీం గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శేకులు కు గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కేకులు మాట్లాడుతూ తాను సర్పంచిగా ఉన్న పదవీ కాలంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానన్నారు. అలాగే నేడు పదవిలో లేకున్నా గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వీధి దీపాలు లేక ముందస్తు పండగలను దృష్టిలో ఉంచుకొని వీధిలైట్లను అందజేయడం జరిగిందన్నారు. గ్రామానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ కుమార్, రాజేశ్వరరావు, సత్య గౌడ్, కుర్మ పోచయ్య, శ్రీనివాస్, నర్సింలు, ప్రభాకర్, మహిపాల్, శ్రీశైలం, స్వాములు తదితరులు పాల్గొన్నారు